‘పది’లో ప్రభుత్వ పాఠశాలల సత్తా



శనిగరపు అభిషేక్ | శ్రీరామోజ్ పవన్‌కుమార్ | సంధ్య, గుండ్లపల్లి | డి. పూజ | జశ్వంత్ కృష్ణ | సంతోష్ | బండి శ్రావ్య | మహేందర్ | సీహెచ్ సంజన | టి. కీర్తన



జి. తేజస్విని | హన్సిక | మనోజ్ఞ | నబ | అదిబా

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు టి.కీర్తన, సీహెచ్ సంజన పది ఫలితాల్లో 10 జీపీఏ సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు, లిటిల్స్ ఐలాండ్‌కు చెందిన ఒకరు 9.8 జీపీఏ సాధించారు.

ఇల్లందకుంట: మండలంలోని కేజీబీవీ విద్యార్థినులు ఆకారపు శ్రీవాణి, కటంగూరి సిరిచందనలు 9.7 జీపీఏ సాధించారు. ఎస్‌వో రమాదేవి అభినందించారు.

చిగురుమామిడి: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 94.64 శాతం ఉత్తీర్ణత సాధించారు. చిన్నముల్కనూర్ ఆదర్శ పాఠశాల, రేకొండ, బొమ్మనపల్లి, ముదిమానిక్యం స్కూళ్లు శతశాతం ఉత్తీర్ణులయ్యారు. చిన్నముల్కనూర్ జి.తేజస్విని 10 జీపీఏ సాధించింది.

తిమ్మాపూర్: తిమ్మాపూర్ మండలంలోని గురుకుల పాఠశాల, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 97.35 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి ప్రభుత్వ ఉన్నత, రామకృష్ణకాలనీ మహాత్మాజ్యోతిబా పూలే సోషల్ వెల్ఫేర్ బాలుర, గుండ్లపల్లి ఎస్‌ఆర్‌కే పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మహాత్మాజ్యోతిబా పూలే ప్రిన్సిపాల్ మధుసూదన్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ బద్దం వసంతరెడ్డిని అధ్యాపకులు సన్మానించారు. బండి శ్రావ్య, మహేందర్, సంతోష్, జశ్వంత్ కృష్ణ, సంధ్య 10 జీపీఏ, ఏడుగురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

సైదాపూర్: మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల శ్రీరామోజు పవన్‌కుమార్, శనిగరపు అభిషేక్ 10 జీపీఏ సాధించారు. మరో 35 మంది 9.0 నుంచి 9.7 జీపీఏ సాధించారు. ప్రిన్సిపాల్ రవిందర్ అభినందించారు.

జమ్మికుంట: పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల డి.పూజ 10 జీపీఏ సాధించింది. హెచ్‌ఎం ప్రణీతజాయ్ అభినందించారు.

వీణవంక: మండలంలోని విద్యార్థులు 98.6శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. ఘన్ముక్కుల మోడల్ స్కూల్ విద్యార్థిని గొడుగు కీర్తన 10జీపీఏ సాధించింది. ఎంఈవో శ్రీనివాస్,ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎంలు అశోక్‌రెడ్డి, చంద్రకళ, ఉపాధ్యాయులు కుమార్, నాగిరెడ్డి అభినందించారు.

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి శ్రీ సరస్వతి విద్యాలయం విద్యార్థిని బొల్లబత్తుల లక్ష్మీచిత్ర 10 జీపీఏ సాధించింది.

హుజూరాబాద్: పట్టణం, మండలంలోని ప్రభుత్వ విద్యార్థులు 85.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కేతిరి వెంకట నర్సింహారెడ్డి తెలిపారు.





గన్నేరువరం: ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్‌కు సన్మానం, రామడుగు: అభినందిస్తున్న వి. నరేందర్‌రెడ్డి

రామడుగు: మండలంలోని అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన అలువాల దీపిక, గంద్ర రష్మిత,దొంతుల నిత్యశ్రీ, వడ్లకొండ కార్తీక్, బుర్ర వర్షిత్‌లు 10 జీపీఏ సాధించగా అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి అభినందించారు. శ్రీ ప్రగతి పాఠశాలకు చెందిన పూరెల్ల వైశాలినీ 10 జీపీఏ సాధించగ పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ అభినందించారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆదిబ, హన్సిక, మనోజ్ఞ, నాబ, శార్వాణి, ప్రజ్ఞాని 10జీపీఏ సాధించారు. కేజీబీవీ విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు.



రామడుగు: విద్యార్థులను అభినందిస్తున్న, రాధాకృష్ణ

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్‌రూరల్: కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ జీవీఆర్ అన్నారు. మండలంలోని జగ్గయ్యపల్లె కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని సందర్శించారు.

జమ్మికుంటలో

జమ్మికుంట: కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధి 17వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సదానందం, రమేష్, మాజీ సర్పంచ్ రవీందర్, దేశిని సదానందం, మల్లయ్య, డాక్టర్ సన జవేరియా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు వాణిశ్రీ, కవిత, ఆశా కార్యకర్తలు, సీఎల్‌ఆర్‌పీలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ నాయకుల ధర్నా

మానకొండూర్: కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని వైఎస్సార్‌టీపీ నాయకులు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బ నీరజ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టిన అనంతరం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం తూకం వేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని, సెంటర్ల వద్ద వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

చొప్పదండి: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలని వైఎస్సార్‌టీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కెనపల్లి కుమార్ కోరారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం కుప్పలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ధాన్యం కుప్పల వద్ద నిరసన వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట దిగుబడి తగ్గడంతో రైతులు నష్టపోయారని వాపోయారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు వెన్నం రజితారెడ్డి, కార్మిక విభాగం నాయకులు పోలు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, రొడ్డవేని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామంలో గ్రంథాలయం

రామడుగు: మండలంలోని వెలిచాలలో జిల్లాలోనే తొలి గ్రామీణ గ్రంథాలయం ఏర్పాటుకు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్ భవనాన్ని పరిశీలించారు. జిల్లాలో మొదటి విడత 30 గ్రామాల్లో ఏర్పాటు చేస్తామని, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

చొప్పదండి: మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి అన్నారు. బుధవారం కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పీఏసీఎస్ సిబ్బంది పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించాలని సూచించారు. మొక్కజొన్న రైతులు రూ.1,962 మద్దతు ధరకు మార్కెట్‌లో అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మార్కెట్ కార్యదర్శి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్ల పరిశీలన

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులు, వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను బుధవారం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరిశీలించారు. నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంట స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో మంగళవారం కురిసిన వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారి సునీల్‌కుమార్ పరిశీలించారు. నష్టం అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు ఉజ్జ, అనూషతో తదతరులు ఉన్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

తిమ్మాపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బుధవారం తొలిపొద్దు కార్యక్రమంలో పర్యటించారు. అల్గునూర్ నుంచి మహాత్మానగర్, తిమ్మాపూర్, రామకృష్ణకాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, నల్లగొండ, పర్లపల్లి, మొగిలిపాలెం, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లో పర్యటన సాగింది. ఆయా గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ కనకయ్య తదితరులు ఉన్నారు.

కల్వర్టు పనులకు శంకుస్థాపన

మానకొండూర్‌రూరల్: మండలంలోని వెల్ది గ్రామంలో ఎమ్మెల్యే నిధులు రూ.25లక్షలతో బుధవారం సుడా చైర్మన్ జీవీఆర్ కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. గ్రామస్తులకు, రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్, సర్పంచ్ లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి సీఎం కప్ పోటీలు

గన్నేరువరం: మండల కేంద్రంలో 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఇల్లందకుంట: ఎంపీపీ సరిగొమ్ముల పావని ఎంపీడీవో కార్యాలయంలో సీఎం కప్ 2023 క్రీడాపోటీల నిర్వహణ సమన్వయ సమావేశం నిర్వహించారు. క్రీడల్లో పాల్గొనేవారు ఎంపీడీ కార్యాలయం లేదా 80089 63349, 94924 48182 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రామడుగు: సీఎం కప్ పోటీలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కలిగేటి కవిత కోరారు. ఎంపీడీవో ఆఫీసులో క్రీడా పోటీల నిర్వహణ సమావేశం నిర్వహించారు.

అప్రమత్తంగా ఉండాలి

గంగాధర: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గంగాధర ఎస్సై పుల్ల అభిలాశ్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఆన్‌లైన్ మోసానికి గురయితే 24 గంటల లోపు పోలీసులను ఆశ్రయించాలని, టోల్ ఫ్రీ నంబర్ 1930, 112, 100తో పాటు వెబ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

‘వాణినికేతన్’ విజయకేతనం

కరీంనగర్: పదోతరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి వాణినికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఫయాజా 10జీపీఏ, నలుగురు 9.8, ఐదుగురు 9.7, ముగ్గురు 9.5జీపీఏ సాధించారు. 50శాతానికి పైగా విద్యార్థులు 9 ఆపైన జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పి.రేణుక, ప్రిన్సిపాల్ బి.ప్రశాంత్, టి.నీలకంఠం, వి.హనుమంతరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

‘రత్నం గ్లోబల్’ విజయఢంకా



కరీంనగర్: పది ఫలితాల్లో రత్నం గ్లోబల్ స్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారు. పది మంది 10జీపీఏ, నలుగురు 9.8జీపీఏ, పది మంది 9.7జీపీఏ సాధించారని పాఠశాల డైరెక్టర్ రత్నయ్య తెలిపారు. ఆర్.సాయిశ్రీవర్షిణి, ఎస్.శృతి, టి.వైష్ణవి, కె.లలితాంబిక, ఆర్.వైష్ణవి, సీహెచ్.శివాని, ఎం.రిశ్మికారెడ్డి, సురక్ష, అనన్య, అక్షయనిలు 10జీపీఏ, జి.స్నిగ్ధ, జి.అక్షయు 9.8 జీపీఏ సాధించారు.స్కూల్ వ్యవస్థాపకులు రత్న య్య, కరస్పాండెంట్ కె.రమేశ్, ప్రిన్సిపాల్ ప్రవీ ణ్, డైరెక్టర్, సుధాకర్‌రెడ్డి, టీచర్లు అభినందించారు.

‘విశ్వశాంతి’ విజయభేరి



కరీంనగర్: పదోతరగతి ఫలితాల్లో విశ్వశాంతి ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించారు. నలుగురు 10 జీపీఏలు సాధించగా 9.8 జీపీఏలు 11 మంది, 9.7 జీపీఏలు 11 మంది, 9.5 జీపీఏలు 9 మంది సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం దెబ్బడి రమేష్, నైనాల ఆంజనేయులు, మధు రాజేష్, ఎల్లంకి గిరిధర్‌లు అభినందించారు.

‘బ్లూ బెల్స్’ విజయకేతనం



అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

సప్తగిరికాలనీ(కరీంనగర్): హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జంగ సునీతామనోహర్ రెడ్డి తెలిపారు. 44 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు డి.అనుష్క, వి.అభిలాష్‌లు 10జీపీఏ సాధించినట్లు తెలిపారు. ముగ్గురు 9.8 జీపీఏ, ఆరుగురు 9.7 జీపీఏ, 28 మంది 9 జీపీఏ ఉత్తీర్ణత సాధించారన్నారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

‘ప్యారడైజ్’ విద్యార్థుల ప్రభంజనం



అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

కరీంనగర్: పది ఫలితాల్లో ప్యారడైజ్ విద్యార్థులు అద్బుత ఫలితాలు సాదించారు. వందశాతం ఫలితాలతో పాటు 10జీపీఏలో నలుగురు, 9.0జీపీఏ పైన 49 మంది విద్యార్థులు అద్బుతమైన మార్కులు సాదించారని ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఫాతిమారెడ్డి, సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్స్ వసంత, భార్గవ్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏవో కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

‘సాధన’ విద్యార్థుల...



కరీంనగర్: పదో తరగతి ఫలితాల్లో జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏ గ్రేడ్ 18 మంది విద్యార్థులు సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ శ్రీనివాస్‌రావు, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ నీలిమ, ఉపాధ్యాయులు అభినందించారు.

‘వసంత్‌వ్యాలీ’ ప్రతిభ



అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

సప్తగిరికాలనీ(కరీంనగర్): హనుమాన్‌నగర్‌లోని వసంత్‌వ్యాలీ పాఠశాల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ స్వరూప బుచ్చిరెడ్డి తెలిపారు. మొత్తం 35 మంది విద్యార్థులు 9 జీపీఏ పై గ్రేడ్ సాధించారని అన్నారు. నలుగురు విద్యార్థులు రుతిక్ తేజ, కల్కివర్ధన్, మణిదీప్, రిషికలు 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

‘సెయింట్‌పాల్స్’లో 100శాతం ఉత్తీర్ణత



విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రవళిక 10జీపీఏ, 13 మంది 9 జీపీఏ, 11 మంది 8జీపీఏ సాధించారు. వీరిని బుధవారం పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని అభినందించారు.

‘అచీవర్స్’ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

కరీంనగర్: కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాల విద్యార్థులు అద్బుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. 100శాతం ఉత్తీర్ణతతో ముందు వరుసలో నిలిచారు. సబ్జెక్టుల వారీగా తెలుగులో పది, హిందీలో పది, ఇంగ్లిష్‌లో 15, గణితంలో పది, సైన్స్‌లో పది, సోషల్‌లో పదిమంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. అత్యధిక జీపీఏలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి, ఉపాధ్యాయులు అభినందించారు.

‘జాన్సన్‌గ్లోబల్’ విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్: పదో తరగతి ఫలితాల్లో జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టతను నలుదిశల వ్యాపింపజేశారు. బి.రేష్మిత, ఎం.అనుశ్రీ 10జీపీఏలు, జి.రిత్విక, ఎం.సాయిశ్రీ, షారన్‌రోడా, ఎం.నిఖిల్‌రెడ్డి,వి.సాయిశ్రీహర్షలు 9.8జీపీఏ, గాయత్రి, ముస్కాన్‌యాదవ్, ఎం.వరేణ్య, నవాజ్అలీ 9.7 జీపీఏ సాధించారు. 30మందికిపైగా 9.0 సాధించారు. కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఎంపీ వరప్రసాద్, కె.రాంరెడ్డి, సింహాచలం, హరిక్రిష్ణ, వంగల సంతోశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన ‘శ్రీచైతన్య’



విద్యార్థుల విజయకేతనం

కరీంనగర్: బోయవాడలోని శ్రీచైతన్య పాఠశాల పదోతరగతి విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారని ప్రిన్సిపాల్ ఎన్ పద్మజ తెలిపారు. సంజనా, డేవిడ్ రాజు, శివశాంభవి 10జీపీఏలు, అశ్విత, గణేశ్ 9.8 జీపీఏలు, శ్రీధన్‌రెడ్డి, కీర్తి 9.7 జీపీఏ, అభిజ్ఞ, కుశాల్ సాయి, మణికంఠ, శశాంక్‌రెడ్డి, తానియ, భువనకృతి, కీర్తన, ప్రవళిక, యశస్విని 9.5జీపీఏలు సాధించారు. వీరిని డీజీఎం ఎ.లక్ష్మణరావు, ఆర్‌ఐ రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ తిరుమల్, సీబ్యాచ్ ఇన్‌చార్జి సునీల్ కాంత్, ఏవో మనోహర్‌రెడ్డి, పీఈటి శ్రీకాంత్ ఉపాధ్యాయులు అభినందించారు.

ఆక్స్‌ఫర్డ్ విజయదుందుబి



అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్

కరీంనగర్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. 38 మంది విద్యార్థుల్లో నలుగురు ఎస్.అజయ్, పి.ప్రవళిక, ఎం.నవ్యశ్రీ, ఆర్.సిరిచందనలు 10జీపీఏ సాధించారు. ముగ్గురు 9.8 జీపీఏలు, ముగ్గురు 9.7జీపీఏ, 22 మంది 9.0 పైన జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వి.లింగయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రైతులకు అవగాహన

తిమ్మాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో లెంకల రమణారెడ్డి ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఉద్యానశాఖ ఉప అధికారి బండారి శ్రీనివాస్ సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేయాలని సూచించారు. నాటిన మూడేళ్ల తర్వాత నుంచి 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుందని, ఎకరానికి 57 మొక్కలు నాటి, మూడేళ్ల తర్వాత ఏడాదికి పది టన్నుల దిగుబడి, రూ.1.5 లక్షల ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. మానకొండూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోతుల బెడద ఉండదని,అకాల వర్షాలతో ఎలాంటి నష్టం జరగదని చెప్పారు. తిమ్మాపూర్ ఏవో సురేందర్ మాట్లాడుతూ.. రైతులు మిశ్రమ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ.. రైతులకు ఉద్యాన శాఖ ద్వారా రూ.193 విలువ గల మొక్కలకు సబ్సిడీపై రూ.20లకే ఇస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రిప్ సదుపాయం 90 శాతం వరకు సబ్సిడీపై అందిస్తున్నామని వెల్లడించారు. ఎకరానికి రూ.4,200 చొప్పున నాలుగేళ్లపాటు అన్నదాతలకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు. ఆసక్తి గల రైతులు పట్టా పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఫొటోతో వ్యవసాయ విస్తరణ అధికారి లేదా ఉద్యానవన అధికారిని సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

తిమ్మాపూర్: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఎల్‌ఎండీ ఎస్సై ప్రమోద్ రెడ్డి వివరాల ప్రకారం.. మల్లాపూర్ గ్రామానికి చెందిన పాశం సురేశ్ (35) టెంట్‌హౌస్ నిర్వహిస్తున్నాడు. తనవద్ద పనిచేసే తడిగొప్పుల ప్రశాంత్, దుంబాల చందుతో మంగళవారం రాత్రి పని నిమిత్తం ఆటో ట్రాలీలో కరీంనగర్‌కు వెళ్లి తిరిగి మల్లాపూర్‌కు వస్తుండగా తిమ్మాపూర్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద అర్ధరాత్రి కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఆటో ట్రాలీని వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చున్న సురేశ్ కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించగా మృతిచెందినట్లు వైద్యులు తెలిపారని మృతుడికి నెలక్రితమే కొడుకు పుట్టాడని తెలిపారు. బుధవారం గ్రామంలో అంత్యక్రియలు పూర్తయ్యాయని, పాశం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సీసీ ఫుటేజీలు పరిశీలిస్తున్నామని వివరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

జమ్మికుంట: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం రాత్రి మృతి చెందాడు. జమ్మికుంట పట్టణ సీఐ బార్పటి రమేష్ వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామానికి చెందిన గుండబోయిన సమ్మయ్య(42) ద్విచక్ర వాహనంపై గత శుక్రవారం బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో జమ్మికుంట మండలం నగురం గ్రామం చెరువుకట్టపై వావిలాల గ్రామానికి చెందిన చిలుక సారయ్య ధాన్యం కుప్పలు పోసి చుట్టూ బండలు పెట్టడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సమ్మయ్యను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందతూ మృతి చెందాడని, మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శంకరపట్నం: మండలంలోని తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94 పదోతరగతి విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.